www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 17 డిసెంబర్ 2023

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

సచివాలయాలతో మెరుగైన పాలన

పెదపట్నంలంకలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ చిట్టిబాబు

ప్రజాశక్తి-మామిడికుదురు

సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకు సంక్షేమ ఫలాలు చేరి ప్రభుత్వం మెరుగైన పాలన అందిస్తోందని ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. పెదపట్నం లంకలో రూ.25లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్ని శనివారం ఎంఎల్ఎ ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యుడు కె.అంజిబాబు, సర్పంచ్ ఎస్.రాజేష్‌కుమార్, ఎంపిటిసి సభ్యుడు కొమ్ముల జంగమయ్య, పిఎసి ఎస్ ఛైర్మన్లు యువివి.సత్యనారాయణ, బోర్సు నర్సింహమూర్తి, తులాగోపాలకష్ణ, కొమ్ముల రాము, తేతలి మోహన రెడ్డి, గెడ్డం వెంకటేశ్వరరావు తదితరులు పాలుగున్నారు

కేశవరంలో ట్రాఫిక్ ఇక్కట్లు

- ప్రయాణికులకు తప్పని అవస్థలు
- నియంత్రణకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి -మండపేట

నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే మండలంలోని కేశవరం రైల్వే గేటు వద్ద తరచూ ట్రాఫిక్ అంతరాయం కలుగుతుండటంతో ప్రయాణికులకు అవస్థలు తప్పడంలేదు. రాజమహేంద్రవరం, బొమ్మూరు హైవేలకు చేరుకునేందుకు ఈ మార్గం దగ్గర కావడంతో పాటు పుణ్యక్షేత్రం, రాజానగరం తదితర గ్రామాలకు ఈ రోడ్డు ప్రధాన మార్గం అయిన నేపథ్యంలో ప్రజలు ఈ రోడ్డును వినియోగిస్తుంటారు. కేశవరం, మండపేట, రాజమహేంద్రవరం కూడలిగా ఉన్న ఈ ప్రాంతంలో రైల్వే గేటు పడుతున్న ప్రతీసారి పదుల సంఖ్యలో వాహనాలు బారులు తీరుతున్నాయి.

దీంతో అటు రాజమహేంద్రవరం ఇటు ద్వారపూడి నుంచి వచ్చే వాహనాలకు ఆటంకం ఏర్పడుతుంది. గేటు తెరుసుకున్నప్పటికి గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమయంలో మరో రైలు వస్తే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని ప్రయాణికులు అంటున్నారు. గంటల తరబడి గేటు మూసి ఉండటంతో ఎండకు ఎండి వానకు, దుమ్ము, దూళికి ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. వృద్ధులు, చిన్నారులు పరిస్థితి మరింత ఘోరంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ట్రాఫిక్ కంట్రోలు చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు విన్నవించుకుంటున్నారు.

ద్వారపూడి రోడ్డులో నిలిచిన వాహనాలు

రైల్వే గేటులో వాహనాల రద్దీ

తరచూ ట్రాఫిక్ అంతరాయం

ద్వారపూడి నుంచి కేశవరం మీదుగా రాజమహేంద్రవరం వెళుతున్నా సమయంలో కేశవరం రైల్వేగేటు వద్ద ట్రాఫిక్‌కు తరుచూ అంతరాయం కలుగుతోంది. దీంతో గంటలు తరబడి వాహనాలు నిలిచి పోవడంతో చిన్నారులు, వృద్ధులు రోడ్డుపై నిరీక్షించాల్సి వస్తోంది. అధికారులు పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలి.

- ఎం.వెంకటేశ్వరరావు, ఏడిద, మండపేట మండలం

దుకాణాలతో ఇబ్బందులు

మండలంలోని కేశవరం రైల్వే గేటు సమీపంలో పండ్లు, కూరగాయల దుకాణాలు ఏర్పాటుచేశారు. అయితే వాటిని కొనేందుకు వాహనాదారులు వచ్చి ఆగు తున్నా నేపథ్యంలో ట్రాఫిక్ తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేప్పటి ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించి

- అప్పరబోతు దుర్గాప్రసాద్, మండపేట

గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి కృషి

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి విశ్వరూప్

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

తీర గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తెలిపారు.రూ.2 కోట్ల 60 లక్షలతో తీర గ్రామమైన ఎన్.కొత్తపల్లి పంచాయతీ రాఘవులపేట నుండి ఎస్.యానం వెళ్లే సుమారు 6 కిలోమీటర్ల మేర ఆర్అండ్‌బి తారు రోడ్డు నిర్మాణానికి శనివారం మంత్రి విశ్వరూప్ శంకుస్థాపన చేశారు. దశలవారీగా దెబ్బతిన్న రోడ్లను ఆధునికీకరిస్తామని మంత్రి విశ్వరూప్ తెలిపారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, సొసైటీ అధ్యక్షులు నడింపల్లి వాసు రాజు, మాజీ సర్పంచ్ బొడ్డు బుజ్జి, ఆర్అండ్‌బి డిఇఇ, కెఎస్.రాఘవరావు, వైసిపి నాయకులు మోటూరి సత్యం కాపు, కుంచే చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

ఎన్‌జిసి రాష్ట్ర డైరెక్టర్‌కు మొక్క అందజేస్తున్న అధికారులు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలని నేషనల్ గ్రీన్ కార్ప్ రాష్ట్ర డైరెక్టర్ పి.స్రవంతి ఐఎఎస్ సూచించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని భాష్యం, రవీంద్ర మరియు బాలాజీ వంటి కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలలు ఏర్పాటు చేసిన పర్యావరణం పై అవగాహన సదస్సులకు స్రవంతి ముఖ్య అతిథిగా పాల్గొని పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఆమె వెంట జిల్లా గ్రీన్ కార్ప్ సభ్యురాలు జి ప్రభావతి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎడి సురేష్, మండల విద్యాశాఖాధికారి బి.రమణ శ్రీ, ఉదయ భాస్కర్‌లు, సిఎంఒ సుబ్రహ్మణ్యంతదితరులు పాల్గొన్నారు.

తెలుగు మహాసభల విజయవంతానికి పిలుపు



మహాసభల పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న ప్రవీణ్ తదితరులు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ఆంధ్ర సేవారత్న, డొక్కా సీతమ్మ నేషనల్ అవార్డ్ గ్రహీత కరాటం ప్రవీణ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక వేంకటేశ్వర డిగ్రీ అండ్ పిజి కళాశాల్లో రాష్ట్ర ఉపాధ్యాయ జెఎసి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అంతర్జాతీయ తెలుగు మహా సభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో పలు అంశాలపై చర్చించారు. పలువురు మాట్లాడుతూ కిమ్స్ ఛైర్మన్ కె.చైతన్య రాజు, గజ్జెల శ్రీనివాస్ అధ్వర్యంలో జనవరి 5,6,7 తేదీలలో రాజమహేంద్రవరం గైట్ క్యాంపస్ లో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కవులు, రచయితలు, గవర్నర్‌లు, సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులతో పాటు తాము ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె. మనోహర్, ఎకె ఎన్‌యు కాలేజెస్ అసోసియేషన్ ఉభయ గోదావరి జిల్లాల అధ్యక్షులు కె.నరసింహారావు, రిటైర్డ్ హెచ్ఎం డా. రాయుడు శ్రీరామచంద్ర మూర్తి, తెలుగు జాతీయ కవి సంసోన్, రిటైర్డ్ ఎంఇఒ జంగా రాజేంద్ర, కె.శ్రావణ్ దిలీప్, యాలంగి వరప్రసాద్, జాన్ పాల్, వెంకటేశ్, వాణి, శ్రీనివాస్, పార్వతి, ప్రసన్న సర్పంచ్ లు గంగుమళ్ళ ఏసుబాబు, పెనుమాల సునీత, పి.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

కన్స్యూమర్ పెట్రోల్ బంక్‌లను నిలుపుదల చేయాలి

- రాష్ట్ర పెట్రోలియం డీలర్ల అధ్యక్షుడు రవి గోపాలకృష్ణ డిమాండ్

ప్రజాశక్తి-రాజోలు

చట్ట విరుద్ధంగా అనుమతులు ఇస్తూ ఏర్పాటు చేస్తున్న కన్స్యూమర్ పెట్రోల్ బంక్ లను తక్షణమే నిలుపుదల చేయాలని రాష్ట్ర పెట్రోలియం డీలర్ల అధ్యక్షుడు రవి గోపాల కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం రాజోలు రాజోలు రోటరీ క్లబ్ భవనంలో పెట్రోలియం డీలర్ల సమావేశం జరిగింది.

ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చట్ట విరుద్ధంగా నడుస్తున్న కన్స్యూమర్ పెట్రోల్ బంక్ లను తక్షణమే నిలిపివేసి కొత్త వాటికి అనుమతుల మంజూరు చేయరాదని డిమాండ్ చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి మన రాష్ట్రానికి వస్తున్న డీజిల్, పెట్రోల్, నాప్తాల్ ఆయిల్ అక్రమ రవాణా అరికట్టాలని కోరారు. ప్రస్తుతం ఉన్న కన్స్యూమర్ పెట్రోల్ పంపుల వల్ల రీటేల్ అవుట్ లెట్ నాశన మవుతుందని, దేశానికి ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మానేపల్లి నాగేశ్వర రావు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు నల్లిమిల్లి జగన్ మోహన్ రెడ్డి,డీలర్లు జువ్వాధి తాత బాబు, విశ్వేశ్వర రావు, కసుకుర్తి రామకష్ణ, బొరుసు తిరుమల రావు, పిల్లి ప్రసాద్, కల్వ కొలను దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

పెట్రోలియం డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న గోపాలకృష్ణ

వివరాలు వెల్లడిస్తున్న డిఆర్‌పి హిమ నాయక్

ఉపాధి పనుల తనిఖీపై గ్రామ సభ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని నేల టూరు, అంగర, మాచర గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద శనివారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభలు నిర్వహించారు. ఎస్ఆర్‌పి సిహెచ్. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల సర్పంచులు కుక్కల వీరన్న, వాసా కోటేశ్వరరావు, వాసంశెట్టి సునీతల అధ్యక్షతన జరిగిన ఉపాధిహామీ తనిఖీ గ్రామసభలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డిఆర్‌పిలు గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీలో సేకరించిన వివరాల పనులను డిఆర్‌పిలు సభలో చదివి వినిపించారు. ఉపాది హామీ పథకంలో జాబ్ కార్డుదారులు ప్రభుత్వం నిబంధనల ప్రకారం రెండు పూటల పని చేయాలని ఎపిఒ వెంకటలక్ష్మి ఉపాధి కూలీలకు సూచించారు. ఈ గ్రామ సభలో ఆయా గ్రామాల కార్యదర్శులు కె రామకష్ణ, టి.సుబాకర్, చినబాబు, టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్, ఉపాధి కూలీలు, మేట్లు తదితరులు పాల్గొన్నారు.

5వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

డిమాండ్ల సాధనకు కోసం చేస్తున్న సమ్మె శనివారం నాటికి అయిదోరోజుకు చేరింది. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలనాయకులు, వివిధ పార్టీల నాయకులు వారి సమ్మెకు మద్దతు తెలియజేశారు.

ప్రజాశక్తి-యంత్రాగం

రామచంద్రపురం అంగన్‌వాడీ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్న నిరవధిక సమ్మెను ప్రభుత్వం అణచివేయాలన్న ధోరణి సరైంది కాదని ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. రామచంద్రపురం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా అయిదు రోజులుగా కొనసాగుతున్న అంగన్వాడి వర్కర్ల నిరవధిక సమ్మెలో ఎంఎల్‌సి ఐవి పాల్గొని మద్దతు తెలిపారు. ఎన్నికల హామీల్లో భాగంగా సిఎం జగన్ తెలంగాణ కంటే ఎక్కువ జీతాలు ఇస్తామని హామీ ఇచ్చారని ఐదేళ్లు కావస్తున్న హామీ అమలు కాలేదని దీనితో అంగన్‌వాడీ వర్కర్లు సమ్మెకు దిగారని ఆయన వివరించారు. సమ్మె పరిష్కారమయ్యే దిశగా అంగన్‌వాడీ వర్కర్ల కు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సమ్మెను అణచివేయాలని, అంగన్‌వాడీ సెంటర్ లో తాళాలు పగలగొట్టించడం వంటి చర్యలకు పూనుకోవడం సరైనది కాదని ఆయన విమర్శించారు. అదేవిధంగా మంత్రి బొత్స సత్యనారాయణ రాజ్యాంగే తర పదాలను ఉపయోగిస్తున్నారని ఉద్యమ సంఘాల నాయకులు ప్రభుత్వం కాళ్లు పట్టుకోవాలని అనడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని ప్రభుత్వం కాళ్ల పట్టుకోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించమంటే జగన్ అంగన్‌వాడీలను పీకి వేయమన్నారని చెప్పడంపై ఆయన మండిపడ్డారు. అంగరన్‌వాడీ వర్కర్లను పీకి వేస్తే వారు మిమ్మల్ని పదవుల్లోంచి పీకి వేస్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్‌డీల జీతాలు పెంచాలని, ఎన్నికల హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘం నాయకులు, సిఐటియు జిల్లా కార్యదర్శులు నూకల బలరాం, అంగన్‌వాడీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి, దుర్గ, కె.గంగవరం రామచంద్రపురం మండలాల అంగన్వాడీ వర్కర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. **మండపేట** మున్సిపల్ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శనివారం నాటికి ఐదవ రోజుకు చేరుకుంది. ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు అంగన్‌వాడీల శిబిరానికి చేరుకుని మద్దతు తెలిపారు. తొలుత రోడ్డు ప్రమాదంలో మతి చెందిన ఎంఎల్‌సి షేక్ సాబ్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంఎల్‌సి ఐవి మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్లు తాళాలు బద్దలు కొట్టడం, కేంద్రాలు ఓపెన్ చేయడంకక్ష సాధింపు చర్య అని, సమ్మెను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారా ఇది చాలా అన్యాయం అన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల తరపున ఈసమ్మెకు సంఘీభావం తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **రాజోలు** అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు శనివారం టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్ మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో కె.రత్నకుమారి, కె.సుభద్ర, రత్నకుమారి, వరలక్ష్మి, ప్రకాషమ్మ పటేల్ పాల్గొన్నారు. **ముమ్మిడివరం** సమస్యల పరిష్కారం కోరుతూముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు మానవహారం చేసి నిరసన వ్యక్తం చేశారు. వీరికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారెం వెంకటేశ్వరరావు, అయినవిల్లి మండం రాష్ట్ర టిడిపి పార్టీ కార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పాము బాలయ్య, సిఐటియు మండల నాయకులు నిమ్మకాయల వెంకటేష్ సిపిఎం మండల కార్యదర్శి సఖీలే సూర్యనారాయణ, యుటిఎఫ్ మాజీ నాయకులు జనిపల్లి సత్యనారాయణ తదితరులు మద్దతు తెలిపారు. ప్రాజెక్ట్ అధ్యక్షులు దుర్గా మహేశ్వరి కార్యదర్శి జయలక్ష్మి, ప్రాజెక్ట్ కమిటీ సభ్యులు తలుపులమ్మ, సుభాషిని తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటుచేసిన అంగన్‌వాడీల శిబిరంలో శనివారం ఎంఎల్‌సి షేక్ సాబ్జి చిత్రపటానికి అంగన్‌వాడీలు, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రదర్శనగా సెంటర్ కు వెళ్లి మానవహారం నిర్వహించారు. సిఐటియు. నాయకులు కుడిపూడి సత్యనారాయణ, ప్రజా సంఘలుమద్దతు తెలిపారు. **అమలాపురం** సిడిపిఒ కార్యాలయం వద్ద దీక్ష చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు అక్కడ నుంచి నల్ల వంతెన వరకు నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం నిర్వహించారు. అంగన్‌వాడీలకు టిడిపి, , జనసేన పార్టీ నాయకులు మద్దతు తెలియజేశారు. ఈ సమ్మెలో పి.అమూల్య, విజయ, రత్నకుమారి, మణిమాల, దైవకప, బేబీ గంగ రత్నం తదితరులుపాల్గొన్నారు.

రామచంద్రపురంలో అంగన్‌వాడీల సమ్మెను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, పాల్గొన్న కె.కృష్ణవేణి

మండపేటలో అంగన్‌వాడీల శిబిరం వద్ద సాబ్జీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి, అంగన్‌వాడీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి

మామిడికుదురు సెంటర్‌లో అంగన్‌వాడీల మానవహారం

ముమ్మిడివరంలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

రూ.లక్ష విరాళం అందజేస్తున్న దశ్యం

నిత్యాన్నదానానికి రూ. లక్ష విరాళం

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదానానికి దాత విరాళం అందజేశారు. భీమిలి మండలం రాజుల వలస గ్రామానికి చెందిన దాట్ల సూర్య అప్పలరాజు, ఆయన సతీమణి అమ్మాజీ రూ.1 లక్ష విరాళం అందజేశారని దేవస్థానం సిబ్బంది తెలియజేశారు. విరాళం అందజేసిన దంపతులకు ఆలయ ఇఒ తారకేశ్వరరావు కతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి షష్టి మహోత్సవాలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని అంగర, కపిలేశ్వరపురం గ్రామాల్లో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల్లో షష్ఠి మహోత్సవాలు ఈనెల 17 నుంచి 22 వ తేదీ వరకు నిర్వహించినట్లు ఆలయ ఇఒ ఎఎస్‌బి జి.రామలింగం తెలిపారు. షష్టి ఈ సందర్భంగా ఆలయాలను సుందరంగా తీర్చిదిద్ది, చలువ పందిర్లు ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం స్వామి వారి దివ్య కల్యాణం, గ్రామోత్సవం, 18న తీర్థం మహోత్సవం, 19న రత్న మాల నాటకాలు, 20న పంపన త్రిమూర్తులు భజన కోలాటం, 21న స్వామివారి కంకణాల సేవ, 22న పుష్పోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఆలయాల వద్ద ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అంగర ఎస్ఐ బి.చంటి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

విక్రమ్‌కు 'కవిబందు' పురస్కారం

ప్రజాశక్తి-మామిడికుదురు

సాహిత్య, సేవా రంగాల్లో చేస్తున్న కషి కి పాశర్లపూడి లంక కు చెందిన డా. 'పొలమూరి విక్రమ్‌కు 'కవి బందు 'జాతీయ పురస్కారం లభించింది. లిటిల్ ఛాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా సెక్రటరీ కె.బుచ్చశ్వరరావు ఈ అవార్డ్ ప్రకటించారని శనివారం తెలిపారు. ఈ నెల 17ఆదివారం హైదరాబాద్ లో ఈ పురస్కారం అందుకోనున్నట్లు తెలిపారు. అవార్డు గ్రహీతకు పలువురు అభినందనలు తెలిపారు.

కార్టూ'నిజం'

గవర్నర్‌లు, సిఎంలు, ప్రధాని అందరివీ అవే పోకడలు అయినా మనది గొప్ప ప్రజాస్వామ్య దేశం..!!

'ఛేంజెస్ విహాన్'లో కమ్యూనిటీ న్యూట్రిషన్

హెచ్ఐవి బాధితునికి పోషకాహార కిట్ అందజేత

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం స్థానిక విద్యుత్ నగర్ లో ఛేంజెస్ విహాన్ కేర్ అండ్ సపోర్ట్ సెంటర్ నందు శనివారం కమ్యూనిటీ న్యూట్రిషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం లో భాగంగా ఛేంజెస్ విహాన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగాలు నల్లా పవన్, లింగోలు పండు , సాక ప్రసన్న, జల్లి సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛేంజెస్ విహాన్ హెచ్ఐవి బాధితులు పట్ల చూపిస్తున్న ప్రేమ, ఆదరణకు కతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సుమరు 120 మంది హెచ్ఐవి భాదితులకు ఒక్కొక్కరికి రూ.1500 విలువచేసే న్యూట్రిషన్ ఫుడ్ కిట్లు దుప్పట్లు, భోజనం అందించారు. కార్యక్రమంలో ఛేంజెస్ విహాన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సందీప్, ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంబాబు, సంస్థ సభ్యులు, హెచ్ఐవి బాధితులు పాల్గొన్నారు.

లలిత జ్యూయలరీస్ 52వ షోరూమ్ ప్రారంభం

లలిత జ్యూయలరీస్ షోరూమ్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న కిరణ్ కుమార్, మంత్రి విశ్వరూప్, ఎంపీ అనురాధ

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురంలో సినిమా రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన లలిత జ్యుయలరీస్ 52వ షోరూమ్‌ను మంత్రి పినిపే విశ్వరూప్. ఎంపీ చింత అనురాధ చేతుల మీదుగా శనివారం ప్రారంభమైంది. లలిత జువెలరీస్ అధినేత కిరణ్ కుమార్ మాట్లాడుతూ అతి తక్కువ తరుగు మజూరి లేకుండా నాణ్యమైన మేలిమి బంగారంతో చేసిన ఆభరణాలు, డైమండ్స్ అధిక కలెక్షన్స్ తో అతి తక్కువ ధరలకే అందుబాటులో ఉన్నాయని అన్నారు. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంఎల్‌సి కుడుపూడి సూర్యనారాయణ రావు, మున్సిపల్ ఛైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, తుని నియోజకవర్గ వైసిపి పరిశీలకుడు చెల్లుబోయిన శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ రుద్రరాజు నానీరా, మున్సిపల్ కౌన్సిలర్ దొంగ నాగసుధారాణిచిన్న, నాగరపు వెంకటేశ్వరరావు, గొవ్వాల రాజేష్, కొర్లాటి దుర్గాబాయి, ఏడిద శ్రీను, చిత్రపు రామకృష్ణ, చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు కల్వకొలను తాతాజీ, దొమ్మేటి సాయిబాబు, మోక వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వారణాసిలో ఆత్మహత్య ఘటనపై కొనసాగుతున్న విచారణ

ప్రజాశక్తి-మండపేట

మండపేటకు చెందిన గుండవరపు కొండబాబు అతని భార్య ఇద్దరు కుమారులు ఇటీవల వారణాశిలో సామూహిక ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనపై వారణాశి పోలీసులు మండపేటలో చేపట్టిన విచారణ శనివారం కూడా కొనసాగుతోంది. మరో వైపు పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చేపట్టినట్లు వారణాశిలోని దశసుమేగ్ స్టేషను ఎస్ఐ బిపిస్ పాండే శనివారం తెలిపారు. మతుల్లో ఒకరైన కొండబాబు పెద్దకుమారుడు గుండవరపు రాజేష్ రాసిన సూసైడ్ నోట్లో ప్రస్తావించిన నిందితులు మండపేటకు చెందిన ఆటోకన్సెల్టెన్సీ నిర్వాహకుడు పెంటగట్ల ప్రసాద్, అందులో పనిచేసే తాపేశ్వరం గ్రామానికి చెందిన రామిరెడ్డి వీరలక్ష్మి, తాపేశ్వరం గ్రామానికి చెందిన మిఠాయి దుకాణం యజమాని మల్లిబాబులు పరారీలో ఉన్నారని వీరి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే స్థానిక బ్యాంకులో రాజేష్ చేతిరాతతో ఉన్న డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. శనివారం ఉదయం సత్యశ్రీ రోడ్డులో మతులు నివాసం ఉంటే అద్దె ఇంటి తాళాలు ఇంటి యజమాని, రెవెన్యూ, స్థానిక పోలీసు అధికారుల సమక్షంలో పగుల గొట్టారు. పోలీసులు లోనికి ప్రవేశించి ఆధారాల కోసం గాలించారు. రాజేష్ దస్తూరితో ఉన్న మరికొన్ని దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. లభించిన ఆధారాలకు సంబంధించి ఉన్నతాధికారులకు డిఎస్పి జగదీష్ పాండే ఈ కేసులో ఎప్పటికప్పుడు సమాచారం అందించారు. వీటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపి నిర్ధారణ చేయనున్నట్లు తెలిపారు. జగదీష్ పాండే ఇన్వెస్టిగేషన్ అధికారిగా ఉన్నారన్నారు. ఆయనతోపాటు కానిస్టేబుల్ దేవేంద్రయాదవ్, స్థానిక పట్టణ ఎస్ఐ కోన అప్పారావు, ఇతర సిబ్బంది ఉన్నారు.

మద్యం సీసాలతో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఎస్ఇబి అధికారులు శనివారం నిర్వహించిన వేర్వేరు దాడుల్లో 75 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేశారు. తాళ్ళరేవు ఎస్ఇబి సిఐ. భవాని తెలిపిన వివరాల ప్రకారం...గుంటూరు జిల్లా తుమ్మలపాలెం గ్రామానికి చెందిన కంచర్ల నాగరాజు 25 మద్యం సీసాలను తరలిస్తుండగా తాళ్ళరేవు బైపాస్ రహదారిలో దాడి చేసి పట్టుకున్నామని తెలిపారు. ఈ దాడిలో నాగరాజును అరెస్టు చేసి మద్యం సీసాలతోపాటు తరలించేందుకు ఉపయోగించిన కారును సీజ్ చేసినట్లు తెలిపారు. గాడిమొగ పంచాయతీ చిన వలసల గ్రామానికి చెందిన వాతాడి మంగ అక్రమంగా విక్రయించేందుకు తీసుకెళ్తున్న 50 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐ ఎంవిబి.కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

డెంగీతో యువకుని మృతి..?

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని సుంకరపాలెం పంచాయతీ బాబా నగర్ కు చెందిన గోడా శ్రీనివాస్ (31) అనే యువకుడు డెంగీ వ్యాధితో శనివారం మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...ఇటీవల శ్రీనివాస్‌కు డెంగీ వ్యాధి సోకడంతో స్థానికంగా వైద్యం చేయించారు. ప్లేట్లెట్స్ తగ్గడంతో అత్యవసర పరిస్థితిలో యానం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో శనివారం ఆ యువకుడు మృతి చెందాడు. మృతుడు శ్రీనివాస్‌కు ఏడాది క్రితమే వివాహమైంది. 20 రోజుల క్రితమే కుమార్తె జన్మించింది. ఇంతలోనే ఈ దారుణం జరగడంతో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. అయితే ఆ యువకుడు డెంగీ వ్యాధి సోకి మృతి చెందా డా? అని స్థానిక వైద్య సిబ్బందిని ప్రశ్నించగా సమా ధానం చెప్పేందుకు నిరాకరించారు. విశ్వజన కళా మండలి జిల్లా అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు, స్థానిక దళిత నాయకులు మృతిని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

అనుము షాప్‌లో పేలుడు : యువకుని మృతి

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం శివారు కొత్తపేటలో నిర్వహిస్తున్న పాత ఇనుప సామాలు షాపులో జరిగిన పేలుడు ప్రమాదంలో యువకుడు ఒకరు మృతి చెందినట్లు ఎస్ఐ కిషోర్‌బాబు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలావున్నాయి.. రావికంపాడు గ్రామానికి చెందిన కోటిపల్లి లచ్చిబాబు(19) రెండేళ్లుగా పాత ఇనుము షాపులో పనిచేస్తున్నాడు. శనివారం సాయంత్రం లచ్చిబాబు లోపల ఉన్న చిన్న డ్రమ్ము మూత తీస్తుండగా ఒక్కసారిగా దాని నుంచి వెలువడిన గ్యాస్ లాంటి పదార్థం అతని ముఖానికి తగిలింది. దీంతో ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి తల్లిదండ్రులతోపాటు ఒక తమ్ముడు, అక్క ఉన్నారు. వికలాంగుడైన తండ్రికి లచ్చిబాబు ఆధారం. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించామని ఎస్ఐ కిషోర్ బాబు తెలిపారు.

ఆగిన బస్సు.. నిలిచిన ట్రాఫిక్

ప్రజాశక్తి-రాజానగరం

రాజానగరం-కాకినాడ ఎడిబి రోడ్డుపై శనివారం సాయంత్రం సుమారు ఐదు గంటలుపైగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. రంగంపేట మండలం ఎన్‌టి.రాజాపురం సమీపంలో రహదారి మధ్య గోతిలో ఆర్‌టిసి బస్సు పడడంతో రిపేరు వచ్చింది. దీంతో బస్సు ఆగిపోవడంతో వాహనాలు నిలిచిపోవడం వల్ల ట్రాఫిక్ రంగంపేట నుంచి రాజానగరం ఇరువైపులా పది కిలోమీటర్ల వరకూ అంబులెన్సులు, లారీలు, ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు అక్కడే ఉన్నాయి. రాత్రి తొమ్మిది గంటలకు రహదారి మధ్యలో ఆగిన బస్సును తొలగించడంతో వాహనాలు కదిలాయి. చలిలో వాహన దారులు, ప్రయాణీకులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలని రైతు కూలీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆనూరు గ్రామంలో రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రదర్శన నిర్వహించారు. నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకోవాలన్నారు. తేమ శాతంతో పని లేకుండా పండిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. పంట మునిగిపోయిన రైతులకు ఎకరానికి రూ.35వేల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రైతు కూలీ సంఘం డివిజన్ నాయకుల పాల్గొన్నారు.

ఉద్యమ హోరు.. ప్రభుత్వం బేజారు..

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

అంగన్‌వాడీలు, ఆశాల ఉద్యమాలు గడచిన వారంలో హోరెత్తాయి. ఉద్యోగ భద్రత కల్పిస్తామని, మెరుగైన వేతనాలు ఇస్తామంటూ ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోని విషయం విధితమే. ఈ నేపథ్యంలో గత కొన్నేళ్లుగా దశల వారీ ఉద్యమాలు చేపట్టిన ఆశా, అంగన్‌వాడీలు తమ ఆవేదనను నిరస నల రూపంలో వ్యక్తం చేశారు. అంగన్‌వాడీలు సమ్మె చేపట్టగా, ఆశా వర్కర్లు 36 గంటల ధర్నాను చేపట్టారు. ఈ కార్యక్రమాలు పలు రాజకీయ పార్టీలతోపాటు, ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాలు పాల్గొని తమ మద్దతు పలి కాయి. అంగన్‌వాడీల ఆందోళనలపై సానుకూలంగా స్పందించి పరిష్కార మార్గం చూపాల్సిన ప్రభుత్వం పూర్తి భిన్నంగా వ్యవ హరించడంపై సర్వత్రా విమర్శలు విన్పిం చాయి. అంగన్‌వాడీ కేంద్రాలను సచివాల యాలకు మ్యాపింగ్ చేయించటంతోపాటు అక్కడి ఉద్యోగులే నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. తాళాలను బద్దలు కొట్టి ప్రభుత్వం నియంతృత్వ వైఖరిని ప్రదర్శించింది. ఐదు రోజులైనా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ గాడిన పడలేదు. ప్రభుత్వ బెదిరింపులకు సైతం తలొగ్గకుండా అంగన్‌వాడీలు తమ ఆందోళనలను కొనసాగి స్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పం దించి తమ సమస్యలను సానుకూలంగా స్పందించాలని ఆశాలు, అంగన్‌వాడీలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మొక్కుబడిగా పంటనష్టం ఎన్యుమరేషన్

పంటనష్టంపై ప్రభుత్వం చేపట్టిన ఎన్యుమరేషన్ ప్రక్రియ 18వ తేదీతో ముగియనుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మిచౌంగ్ తుపాను ఫలితంగా ఉమ్మడి జిల్లాలో లక్షలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఆరుగాలం శ్రమించిన అన్నదాత ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్ధేశిత శాతానికి మించితేనే అనే పరిమితులు ప్రతిబంధకంగా మారాయి. మరోవైపు అత్యధిక సాగు కౌలు రైతులు సాగు చేస్తున్నారు. ఈ క్రాప్‌లో భూ యజమానుల పేర్లు నమోదు కావటంతో పంటనష్టం రైతులకు అందే పరిస్థితి కన్పించడం లేదు. దీంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వాలు ప్రతిఏటా రాయితీ బరకాలు అందించేవి. తడిచిన ధాన్యం కొనుగోలుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించేవి. రైతులను కొంత మేర ఆదుకునేవి. వైసిపి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. నాలుగేళ్లుగా బరకాల, ఇతర వ్యవసాయ యాంత్రీకరణ పథకాలకు మంగళం పాడింది. దీంతో రైతులు సొంత ఖర్చులతో ధాన్యం ఒబ్బిడి చేసుకోలేని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులను ఆదుకునేందుకు చిత్తశుద్ధితో వ్యవహరించాలని రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

గోదారి గలగలలు

ఎంఎల్‌సి సాబ్జీ మృతితో విషాదఛాయలు

పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జి మృతితో జిల్లాలో విషాద ఛాయలు అలుము కున్నాయి. ఉమ్మడి జిల్లాలో జరిగిన ప్రజా ఉద్యమాలతో ఎంఎల్‌సి సాబ్జికి విడదీయరాని అనుబంధం ఉంది. ఉపాధ్యాయ సంఘాల ఉద్యమాలు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై జరిగిన అనేక పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఉద్యోగులు, ప్రజల గొంతుకై మండలిలో పలు సమస్యల పరిష్కారానికి చొరవ చూపించారు. రాజమహేంద్రవరంలో ప్రముఖ సంఘ సంస్కరత్త కందుకూరి విరేశలింగం నెలకొల్పిన విద్యా సంస్థలను ప్రభుత్వపరం చేయాలని, పిడిఎఫ్ ఎంఎల్‌సిలు అప్పటి శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రమణ్యం, ఎంఎల్‌సిలు ఐ.వెంకటేశ్వరరావు, కెఎస్. లక్ష్మణరావులను కలుపుకుని ప్రజల భాగస్వామ్యంతో పోరాటాలు చేశారు. పిడిఎఫ్ ఎంఎల్‌సిల కృషి ఫలితమే నేడు కందుకూరి విద్యా సంస్థలు ప్రభుత్వంలో విలీనం అయ్యా యి. అక్కడి ఉద్యోగుల వేతన సమస్యలపైనా పట్టుపట్టి జివో సాధించారు. అదేవిధంగా గోదావరి బాలోత్సవం గౌరవాధ్యక్షులుగా వ్యవహరిస్తూ ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థలన్నీ పాల్గొనేలా కృషి చేశారు. విద్యార్థు లలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఆ కార్యక్రమం విజయవంతానికి కృషి చేశారు. ఎంఎల్‌సి సాబ్జి మృతితో సహచర ఎంఎల్‌సిలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి.

3 వేల కిలో మీటర్లు దాటిన యువగళం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర జిల్లాలో 3 వేల కిలో మీటర్లు పూర్తి చేసుకుంది. దీంతో ఆ పార్టీ నేతలు, కార్యకర్తల్లో మరింత ఉత్సాహం నిపింది. టిడిపి అధినేత నారా చంద్రబాబు అరెస్టుతో తాత్కాలికంగా బ్రేక్ పడిన పాదయాత్ర తిరిగి ప్రారంభమైంది. తుపాను నేపథ్యంలో తాత్కాలికంగా వాయిదా పడినప్పటికీ తిరిగి ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ముందుకు సాగుతోంది. రాబోయే ఎన్నికలను ఏ మాత్రం ప్రభావం చూపుతుందో వేచిచూడాల్సి ఉంది.

యానాం వార్తలు

మత్స్యకారులకు పరిహారం విడుదల చేయాలి

ఎంపీ వైద్యలింగాన్ని సత్కరిస్తున్న మల్లాడి సత్తిబాబు

ప్రజాశక్తి - యానాం

ఒఎన్‌జిసి ద్వారా మత్స్యకారులకు ఇచ్చే నష్ట పరిహారాన్ని తక్షణమే విడుదల చేయించేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పుదుచ్చేరి పిసిసి ప్రెసిడెంట్, ఎంపి వి.వైద్యలింగంను కోరారు. ఎపి బిసిసేన జెఎసి జనరల్ సెక్రటరీ మల్లాడి సత్తిబాబు, మల్లాడి బీరస్వామిలు ఆయనను పుదుచ్చేరిలో కలిశారు. యానాం నియోజకవర్గంలో ఉన్న బాధిత మత్స్యకారులకు తక్షణమే పరిహారం ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈమేరకు వైద్యలింగం పుదుచ్చేరి ఫిషరీస్ డైరెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి మత్స్యకారులకు రావలసిన నష్ట పరిహారం అందించంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. సంక్రాంతికి ముందుగానే అందరికి నష్ట పరిహారం సొమ్మును అందించాలనే పనిచేస్తున్నట్లు వివరించారని వారు తెలిపారు.

టార్పాలింగ్ హైజనిక్ కిట్లు పంపిణీ చేస్తున్న తహాశీల్దార్ కిషోర్ బాబు

పేదలకు టార్పాలింగ్ హైజీన్ కిట్ల పంపిణీ

ప్రజాశక్తి-కొత్తపేట

ఇండియన్ రెడ్ క్రాస్ కోనసీమ జిల్లా అధ్యక్షులు ఢిల్లీ నారాయణ సూచనలు మేరకు కొత్తపేట గ్రామ శివారు పెద్ద గూళ్లపాలెంలో టార్పాలింగ్ హైజినిక్ కిట్లు పంపిణీ చేసినట్లు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సభ్యులు సత్తిరాజు ఆదిత్య కిరణ్ తెలిపారు ఇండియన్ రెడ్ క్రాస్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు ఢిల్లీ నారాయణ సమకూర్చిన కిట్లను తాటాకిళ్లలో నివసిస్తున్న పేదవారికి కొత్తపేట తహశీల్దార్ జిడి.కిషోర్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్ క్లాస్ సొసైటీ సభ్యులు, జిల్లా సొసైటీ సభ్యులు ఆదిత్య కిరణ్, రాయుడు శ్రీనివాస్, కొప్పిశెట్టి వాసు, గుమ్మడి శ్రీనివాసు, మట్టా బాలు, షేక్ సంధాని కంఠం శెట్టి శ్రీనివాసరావురాజు తదితరులు పాల్గొన్నారు.

చెస్ పోటీల్లో మణిశేఖర్‌కు ద్వితీయ స్థానం

ప్రజాశక్తి-రామచంద్రపురం

తిరుపతిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కూల్ చెస్ టోర్నమెంట్ అండర్-14 పోటిల్లో మోడరన్ హైస్కూల్లో టెన్త్ విద్యార్థి దంగేటి గిరి మణిశేఖర్ ద్వితీయ స్థానం సాధించాడు. మణిశేఖంను శనివారం మోడరన్విద్యాసంస్థల అధినేత లయన్ జి.వి.రావు, హైస్కూల్ అకడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి, హెచ్ఎం ఎం.చిట్టిబాబు,, విద్యార్థులు అభినందనలు తెలిపారు. మణిశేఖర్ మాట్లాడుతూ తల్లితండ్రుల ప్రోత్సాహం, మోడరన్ యాజమాన్యం ఇస్తున్న ప్రోద్బలంతో తాను విజయాలు సాధిస్తున్నానని వివరించాడు.

సాబ్జీ మృతికి ఘన నివాళి

ప్రజాశక్తి రామచంద్రపురం

పశ్చిమగోదావరి జిల్లాలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎంఎల్‌సి సాబ్జీ మృతి చెందారు.

రామచంద్రపురంలో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా జరిగిన కార్యక్రమంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శులు నూకల బలరాం, కె.కృష్ణవేణి, దుర్గ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు సాబ్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సాబ్జీ మృతి తీరని లోటని అన్నారు.

సాబ్జీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఎల్‌సి ఐవి, కె.కృష్ణవేణి తదితరులు

చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గణేష్

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం బండారులంక గ్రామానికి చెందిన జాన జగదీష్ చంద్ర గణేష్‌ను వైసిపి చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం ఆయన గ్రామంలోని పార్టీ వ్యవహారాల్లో క్రియాశీలక సభ్యునిగా, పంచాయతీ వార్డు మెంబర్ గా, పార్టీ చేనేత విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా గణేష్ కు పలువురు అభినందనలు తెలియజేశారు.

ఎస్ఎస్ఎ ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

సర్వ శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఎ) లో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులను క్రమ బద్ధీకరించాలని ఆ ఉద్యోగులు శనివారం ఆందోళన నిర్వహించారు. ఎస్ఎస్ఎ లో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యో గులను క్రమ బద్ధీకరించడంతోపాటు వేతనాలు పెంచాలని, బకాయి వేతనాలు తక్షణం విడుదల చేయాలన్న తదితర డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని ఎంఇఒ ఎస్.సత్యకృష్ణ కు అందజేశారు. సమస్యల పరిష్కారానికి ధర్నాలు ఆందోళనలు నిర్వహించినా ప్రభుత్వం స్పందించలేదన్నారు. సమస్యల పరిష్కారానికి డిసెంబర్ 11న ఛలో విజయవాడ కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఎన్. గంగాధరరావు, ఎ.శ్రీనివాసరావు, జె.నాగలక్ష్మి, కె.వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

ఎంఇఒకు వినతిపత్రంఅందజేస్తున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

గొల్లవిల్లి సిఎస్ఎం, ఎంఎస్ఎస్ కళాశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు శనివారం అమలాపురం సరస్వతి భాస్కరరావు చారిటబుల్ ట్రస్ట్ తరపున ఆర్థిక సాయం అందించారు.సత్తి ధనలక్ష్మి, పెసంగి స్నేహలత, మెండా పాపరాజి, ఆకుల ఝూన్సీ, రూప అయితాబత్తుల వెంకటేశ్వరరావు లకు ఒక్కొక్కరికి రూ.2వేల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ చిక్కం ప్రసాద్, కోశాధికారి మోటూరి సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ కంచుమర్తి బాలాజీ, ట్రస్ట్ సభ్యులు చిక్కం సత్యనారాయణమూర్తి, హరిహర బాబు,డాక్టర్ చిక్కం విజయలక్ష్మి పాల్గొన్నారు.

సాయం అందజేసిన ట్రస్ట్ సభ్యులు

యనమదల సర్పంచ్ కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం మండలం యనమదల గ్రామ సర్పంచ్ పంపన వీర వెంకట రమణ తండ్రి కొండయ్య అస్వస్థతో ఇటీవల ఆపరేషన్ చేయించుకున్నారు. సర్పంచ్ రమణ కుటుంబ సభ్యులను వైసిపి యువ నాయకులు పిల్లి సూర్య ప్రకాష్ పరామర్శించి వివరాలు అడిగి తెలుసు కున్నారు .ఆయన వెంట పలువురు వైఎస్ఆర్ అభిమానులు, కార్యకర్త లు ఉన్నారు.

పరామర్శిస్తున్న సూర్యప్రకాష్ తదితరులు

కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న పద్మ తదితరులు

ఎస్‌బిఎస్‌ఆర్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని అర్తమూరు గ్రామంలో ఎస్‌బిఎస్ఆర్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ ఛైర్మన్ దూలం పద్మ వెంకన్నబాబు అన్నారు. శనివారం గ్రామంలో 166వ హోమియో వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ట్రస్ట్ నిరంతరాయంగా అందిస్తున్న సేవలను అర్తమూరు గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పలువురికి ట్రస్ట్ ఛైర్మన్ సత్తి బుల్లి స్వామిరెడ్డితో కలిసి కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉదయగిరి ఆంజనేయులు తాడి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళా ఉత్సవ్‌లో 'విజ్ఞాన్' విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-మండపేట

ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ కళా ఉత్సవ్ పేరిట నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో మండపేట విజ్ఞాన్ కాలేజీ విద్యార్థిని కమిలి లీలాశృతి ప్రతిభను కనబరిచి తృతీయ బహుమతి కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా శనివారం విద్యార్థిని శృతిని కళాశాల ప్రిన్సిపల్ బాబి, కళాశాల డైరెక్టర్ యినపకోళ్ల గణేష్, అధ్యాపకులు అభినందించారు.

5వ వార్డులో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పట్టణం లోని 5వ వార్డు లో శనివారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి కరపత్రాలను ,బాండ్‌లను అందజేశారు. స్థానికులతో కలిసి ప్రజావేదిక సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేకవిధానాలను వివరించారు. సిఎం జగన్ నవరత్నాల పేరుతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అందవలసిన పథకాలను పూర్తిగా రద్దుచేసి నవ మోసాలు చేశారని విమర్శించారు. వైయస్సార్ నగర్ లో స్థానిక సమస్యలు అడిగితెలుసుకున్నారు. పలు సమస్యలను ఆ ప్రాంతంలో స్థానికులు నాయకుల దృష్టికితీసుకువచ్చారు. ఉమ్మడి పార్టీ ల నాయకులు స్పందించి సమస్యలు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళే కార్యక్రమం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ కలయికను విజయవంతం చేయాలి

మాజీ ఎంపీ హర్ష కుమార్

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండలం కోడూరుపాడు వై.జంక్షన్ వద్ద ఈ నెల 22న నిర్వహించనున్న ఆత్మీయ సమావేశం జరుగుతుందని కుల, మత, పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎంపీ హర్ష కుమార్ అన్నారు. శనివారం అమలాపురం శుభ గృహ హోటల్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమలాపురం నుంచి రెండుసార్లు ఎంపీగా పని చేశానని అన్నారు. జిల్లా పేరులో కావాలని ప్రభుత్వం నాటకాలు అడిందన్నారు. అన్ని జిల్లాలు ప్రకటించినప్పుడు ఆనాడే అంబేద్కర్ పేరు పెట్టి ఉంటే ఎవరికి అభ్యంతరం ఉండదన్నారు. అందరం ఎప్పటిలా కలిసి ఉందాం. విడదీసే వారిని అడ్డుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం సురేష్ బాబు, బుద్ధరాజు, రేవు తిరుపతిరావు, బీర రాజారావు, పలువురు దళిత నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** మాజీ ఎంఎ హర్ష కుమార్ ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని కె.గంగవరం మండల యువసేన అధ్యక్షులు జనిపల్లి శోభన్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈనెల 22న అమలాపురం వద్ద కోడూరు పాడు వై జంక్షన్ వద్ద ఆత్మీయ సమావేశం జరుగుతుందని కుల, మత, పార్టీలకతీతంగా ఆత్మీయ సమావేశంలో పాల్గొనాలని అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ హర్షకుమార్

ఎదుర్లంకలో బిసి కమ్యూనిటీ హాలు ప్రారంభం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

ఎదుర్లంక గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న బిసి శెట్టిబలిజ కాలనీలో ఉన్న సంఘం నాయకులు సహకారంతో, దాతలు విరాళాలతో రూ 40లక్షలతో సమకూర్చి నిర్మించిన నవచైతన్య బిసి శెట్టిబలిజకమ్యూనిటీ హాల్‌ను శనివారం జెడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమం మట్టపర్తి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా జనసేన రాష్ట్ర నాయకులు పితాని బాల కష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిపూడి శివన్నారాయణ, ఎంపిఎ మోర్త రాణి మిరియం జ్యోతి, మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, గుత్తుల సాయి హాజరై మాట్లాడారు. సమావేశం అనంతరం ముఖ్యమైన నాయకులకు శాలువాకప్పి పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ముదునూరి కృష్ణార్జునరాజు, కోరుకొండ సత్యనారాయణ, మల్లికార్జునరావు, బిసిశెట్టిబలిజ మండల అధ్యక్షులు కొప్పిశెట్టి దర్గా గణేష్ రావు తదితరులు పాల్గొన్నారు.



పారంభిస్తున్న జెడ్‌పిటిసి సభ్యులు సతీష్

ప్రజాసంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-కొత్తపేట

ప్రజాసంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 204వ రోజు శనివారం ఆయన పలివెల గ్రామంలోని మెయిన్ వంతెన సెంటర్ వద్ద పర్యటించారు. ప్రతి గడపకు వెళ్తూ అందరికి అందించిన సంక్షేమ ఫలాలు గురించి చెప్తూ సమస్యలు వింటూ వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించారు

పలివెల గ్రామంలో గడప గడపకూ కార్యక్రమంలో ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

విద్యుత్ వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

వెదురుమూడి ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్తు వినియోగం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ శాఖ ఎఇ షాలేం రాజు మాట్లాడుతూ విద్యుత్ పొదుపు, వాటి వినియోగం, తదితర అంశాలపై అవగాహన కనిపించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు విద్యుత్ పొదుపుపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎల్ఐలు పి.వెంకటేశ్వర్లు, కుమార్, ఉపాధ్యా యులు, విద్యుత్‌శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న ఎఇ

దస్తావేజులు పడిపోయినవి

ఉప్పలగుప్తం మండలం, సరిపల్లి గ్రామంకు చెందిన చవటపల్లి శాంతి, W/o. వీరబాబుకు చెందిన లాండ్ దస్తావేజులు పడిపోయినవి. దస్తావేజులు నెంబర్ 470/2023 జిరాక్స్ నిమిత్తము సామంతకుర్రు నుండి అల్లవరంకు వచ్చుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికినవారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

చవటపల్లి శాంతి
W/o. వీరబాబు, డోర్ నెంబర్: 4-116
మెయిన్‌రోడ్, సరిపల్లి
గోపవరం, ఉప్పలగుప్తం మండలం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
పిన్: 533213, సెల్: 9704698408

IN THE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
O.S.No. 367 / 2023

Between:
Palika Lakshmipathi & others ...Plaintiff
and
Bondala Uma & another ...Defendants

To:
Defendant-2: Kilimi Vijaya Syamala, W/o. Kilimi Sundara Ramireddy, aged 34 yrs., Housewfe, D.No.16-27/3/3 B, 1st Street, Sambamurthy Nagar, Kakinada, Kakinada District.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను కావాలని తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**21-12-2023** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియ జేయడమైనది. (కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వెలిగొట్ల శ్రీనివాస్
అడ్వకేట్స్ & నోటరీ, డో.నెం.4-148,
మాణిక్యనగర్, వలసపాకల, కాకినాడ
సెల్: 9989749211

IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE, KAKINADA
E.P. No.61/2021 in ARC No.22/2012

Between:
M/s. Sriram City Union Finance Ltd., rep. by though GPA holder **D.Rammohan**, Regional Manager, Zonal Office, Rajahmundry ...DHr
and
1) Chilakalapudi Phani Varma
2) Chegondi Subba Rao ...JDrs

JDr1: Chilakalapudi Phani Varma, S/o. Nageswara Rao, aged 46 yrs., D.No.46-2-11, Chintakayalavari Street, Jagannaickpur, Kakinada-2

పై నెంబరు అమలు గ్రంథములో 1వ JDr అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక ఉద్దేశ్య పూర్వకముగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**27-12-2023** తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షముగా మీరు తీర్మానితులు అవుదురు.
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

GURRAM SRIMANNARAYANA SWAMY
GURRAM ATCHYUTHA SATYA SAI JYOTHI
Advocates
Kakinada, Cell: 9866191397